ప్రజాజ్యోతి
నల్లగొండ-సూర్యాపేట యాదాద్రి భువనగిరి
బుధవారం | 19 | జూన్ | 2024 పేజీలు: 6

## హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ గెట్ టు గెదర్‌ను విజయవంతం చేయండి

### జిల్లా అధ్యక్షులు మునగాల సురేష్ అండ్ ప్రధాన కార్యదర్శి జోగు యాదగిరి

నల్లగొండ జూన్ 18, (ప్రజా జ్యోతి):నల్గొండ జిల్లా హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా జాతీయ అధ్యక్షులు చెన్నుపాటి శ్రీకాంత్ మరియు జాతీయ కార్యవర్గ సభ్యులు నరసి నందన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు తిరుమల రావు ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో జూన్ 23.2024 నాడు జరగబోయే గెట్ టుగెదర్ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్రంలో అన్ని జిల్లాల నుంచి హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా మెంబర్స్ హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని జిల్లా అధ్యక్షుడు మునగాల సురేష్ మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి జోగు యాదగిరి ఒక ప్రకటనలో తెలిపారు.





# ప్రభుత్వ పథకాల అమలులో టీం నల్గొండ ముందుండాలి

### జిల్లా అధికారులు వారంలో 3 రోజులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి
### పని చేసే వారిని ప్రోత్సహిస్తాం. పనిచేయని వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తాం
### కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



నల్లగొండ కలెక్టరేట్, జూన్ 18, (ప్రజా జ్యోతి): జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి జిల్లా అధికారులు ప్రభుత్వ ప్రాధామ్య పథకాల అమలులో నల్గొండ జిల్లాను మొదటి స్థానంలో ఉంచేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు.జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మంగళవారం ఆయన మొదటిసారిగా జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సమావేశమయ్యారు.

జిల్లా అధికారులు ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ఆయా పథకాల అమలులో నిర్దేశించిన లక్ష్యాల సాధనకు కృషి చేయాలని, బాధ్యతగా, క్రమ పద్ధతిలో ముందుకెళ్లాలని, ప్రతి శాఖ ద్వారా ప్రజలకు ఉపయోగపడే పనులపై ఆలోచన చేయాలని, వారంలో 3 రోజులు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రభుత్వ పథకాలు నిజమైన లబ్ధిదారులకు జాప్యం లేకుండా అందే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో బాగా పనిచేసేవారిని ప్రోత్సహిస్తామని, అదే సమయంలో నిర్లక్ష్యంగా ఉండే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు అన్ని ప్రభుత్వ పథకాల అమలులో టీమ్ నల్గొండ ను మొదటి స్థానంలో ఉంచేందుకు కృషి చేయాలని, పథకాల అమలు విషయంలో ప్రోటోకాల్ ప్రకారం ప్రజాప్రతినిధులను కలుపుకొని ముందుకు వెళ్లాలని చెప్పారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని, పదవ తరగతి ఫలితాలలో ప్రస్తుత ఒరవడిని కొనసాగించాలని, పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేలా చూడాలని, ప్రతి పాఠశాలలో తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్తు ..మిగతా 2లో



## నల్లగొండ జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన శరత్ చంద్ర పవార్

### 2016 బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్ అధికారి

నల్లగొండ జూన్ 18, (ప్రజా జ్యోతి): జిల్లా పోలీస్ కార్యాలయం నల్లగొండ జిల్లా ఎస్పీగా ఇప్పటి వరకు పనిచేసిన చందనా దీప్తి , సికింద్రాబాద్ రైల్వే ఎస్పీగా బదిలీ కాగా ఆమె స్థానంలో 2016 బ్యాచ్ కు చెందిన శరత్ చంద్ర పవార్ బాధ్యతలు స్వీకరించారు. మంగళవారం బాధ్యతలు స్వీకరించిన ఎస్పీకి అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, యస్.బి డిఎస్పీ రమేష్, నల్లగొండ డిఎస్పీ, శివరాం రెడ్డి,మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర రాజు, దేవరకొండ డిఎస్పీ గిరిబాబు, ఏ.ఆర్ డియస్పి శ్రీనివాస్, సిఐలు, ఆర్.ఐ లు, ఎస్సైలు, డి.పి.ఓ సిబ్బంది ఎస్పీకి స్వాగతం పలికారు.



## అంగన్వాడి టీచర్లు, ఆయాల సమస్యలు పరిష్కరించాలంటూ వినతి




## కబ్జాల చెర నుండి మా చెరువును కాపాడండి మహాప్రభో

### అంటూ ఆర్డీవో ఆఫీస్ ఎదుట కొండ్రాపోల్ గ్రామస్తుల ఆందోళన

మిర్యాలగూడ, జూన్ 18,( ప్రజా జ్యోతి ): కబ్జాలతో ఆనవాళ్లు కోల్పోతున్న మా చెరువుని కాపాడండి మహాప్రభో.. అంటూ కొండ్రపోల్ గ్రామస్తులు, రైతులు, మత్స్యకార కుటుంబాలు మంగళవారం మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక ఆర్డిఓ కార్యాలయం ఎదుట "సేవ్ కొండ్రాపోల్ ఊర చెరువు"అంటూ ఆందోళన కార్యక్రమం చేపట్టారు. మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని దామరచర్ల మండలం కొండ్రపోలు గ్రామానికి చెందిన ఊర చెరువు 176.30 ఎకరాల విస్తీర్ణంలో విస్తరించి ఉండేదని, సుమారు 1000 ఎకరాల ఆయకట్టుకు, 100 మత్స్యకార కుటుంబాలకు జీవనాధారంగా చెరువు ఉండేదని గ్రామస్తులు అంటున్నారు. కాగా కొన్ని ఏళ్లుగా సుమారు 50 ఎకరాల చెరువు భూములు కబ్జాకు గురికావడంతో చెరువు నానాటికి కుంచించుకుపోతూ ఆనవాళ్లు కోల్పోతుందని ఆవేదన ..మిగతా 2లో



## అంగన్వాడి టీచర్లు, ఆయాల సమస్యలు పరిష్కరించాలంటూ వినతి



మిర్యాలగూడ,జూన్ 18, (ప్రజాజ్యోతి): అంగన్వాడీ టీచర్లు, అయాల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం స్థానిక ఐసీడిఎస్ కార్యాలయంలో ప్రాజెక్టు ఆఫీసర్ ఆర్.మమతకు ఎఐటీయుసి అనుబంధ అంగన్వాడీ టీచర్స్, వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎఐటీయుసి నాయకులు బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిఓ నెంబర్ 10 ప్రకారం టీచర్లు, ఆయాల రిటైర్మెంట్ సమయంలో లక్ష రూపాయలు, 50,000లు లబ్ది ఇవ్వలేదని,కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో రూ.10లక్షలు టీచర్లకు,రూ.5 లక్షలు ఆయాలకు ఇవ్వాలని, కనీస వేతనం రూ.18,000లు ఇవ్వాలని,24 రోజుల సమ్మె వేతనం వెంటనే చెల్లించాలని కోరగా సానుకూలంగా స్పందించిందని అన్నారు. టీచర్లు,ఆయాలను వెబ్ సైట్ లో ప్రభుత్వ ఉద్యోగులుగా చూపడం వల్ల తక్కువ వేతనమున్నందున, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపకుండా పోతున్నాయని ఆయన అన్నారు.కార్యక్రమంలో యూనియన్ నాయకులు బి.రాణి,ఎం.వనజ, ఆర్.సునీత,ఎం.సుజాతలు పాల్గొన్నారు.

## కబ్జాల చెర నుండి మా చెరువును కాపాడండి మహాప్రభో

మొదటి పేజీ తరువాయి...

వ్యక్తం చేస్తున్నారు.నీటి నిల్వలు లేకపోవడం తో భూగర్భ జలాలు అడుగంటి పోయి గ్రామం లో తాగునీటికి, సాగునీటికి ఇబ్బందులు ఏర్పడ్డాయని అన్నారు. చెరువును నమ్ముకున్న మత్స్య కార కుటుంబాలు రోడ్డున పడ్డాయని అన్నారు.గతంలో అనేక సార్లు కబ్జా లపై చర్యలు తీసుకోవాలంటూ రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులకు పిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకుని కబ్జాల నుండి చెరువు భూములను కాపాడాలని, గతంలో ఆక్రమించిన భూములను స్వాదీనం చేసుకుని చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఆర్డివో కార్యాలయం లో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నామిరెడ్డి మట్టారెడ్డి, దీరావత్ రవితేజ నాయక్, పరంగి సురేష్, బుడిగే వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## లచ్చిమల్ల వెంకన్నకు పుత్ర వియోగం

**పరామర్శించిన బోళ్ల కరుణాకర్**



పెన్ పహాడ్ ప్రతినిధి జూన్ 18 (ప్రజా జ్యోతి): ఇటీవల కాలంలో అనారోగ్యంతో మరణించిన చీదేళ్ళ గ్రామానికి చెందిన టి యు టి ఎఫ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకులు లచ్చిమల్ల వెంకన్న తండ్రి సైదులు చిత్ర పటానికి నివాళి అర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ల సంఘం రాష్ట్ర ఆధ్యక్షులు బోళ్ల కరుణాకర్, రాష్ట్ర నాయకులు పల్చ వెంకటేష్ నేత,బీసీ సంఘం రాష్ట్ర నాయకులు బొౖర అరుణకుమార్, జనార్దన్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల అమలులో టీం నల్గొండ ముందుండాలి

మొదటి పేజీ తరువాయి...



సౌకర్యాలపై మరోసారి క్షుణ్ణంగా తనిఖీ చేసి వీటికి ఎలాంటి కొరత లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. క్లోరినేషన్ చేసిన తర్వాతే తాగునీటిని విద్యార్థులకు ఇవ్వాలని, అదేవిధంగా పాఠశాలల్లో ఎక్కడ షార్ట్ సర్క్యూట్ జరగకుండా విద్యుత్ వైర్లు తగలకుండా చర్యలు చేపట్టాలని, ఇదే విధంగా అన్ని హాస్టల్లో సైతం తగు చర్యలు తీసుకోవాలన్నారు.

వ్యవసాయ సీజన్ ప్రారంభమైనందున యూరియా, ఎరువుల పంపిణీ సక్రమంగా జరగాలని, ఎక్కడ సమస్య రానివ్వ వద్దని ,అలాగే ఎక్కడైనా నకిలీ విత్తనాలను అమ్మినట్లు దృష్టికి వస్తే ఉపేక్షించవద్దని, వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు. ప్రభుత్వ ప్రాధామ్య పథకాలైన గృహజ్యోతి, 500 రూపాయలతో గ్యాస్ సిలిండర్, పెన్షన్లు తదితర వాటి వంటి విషయాలను సంబంధిత శాఖల అధికారులు అన్ని వివరాలతో సిద్ధంగా ఉండాలని చెప్పారు.పౌర సరఫరాల శాఖ ద్వారా ప్రజా పంపిణీ వ్యవస్థ తో పాటు, సీఎంఆర్ పై ప్రతిరోజు పనిచేయాలని అన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉపకేంద్రాలు, జిల్లా ఆస్పత్రి తో పాటు, అన్ని ఆసుపత్రులలో డాక్టర్లు సిబ్బంది హాజరుపై ఒక క్రమ పద్ధతిని నిర్వహించాలని, అదేవిధంగా జిల్లాలో సాధారణ ప్రసవాలు జరిగే విషయంపై ఎక్కువ దృష్టి కేంద్రీకరించాలని ఆదేశించారు. జిల్లా అధికారులను, మండలాల ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగిందని, వారి శాఖల పనులతో పాటు, ఆయా మండలాల పై సైతం ఎక్కువ దృష్టి కేంద్రీకరించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు. ముఖ్యంగా ధరణి దరఖాస్తుల పరిష్కారంపై ముందుగా దృష్టి సారించాలన్నారు. అలాగే

వచ్చే సోమవారం నుండి మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, ఎంపీడీవో నోడల్ అధికారిగా ఉంటారని, తహసిల్దార్, ఎంపీ ఓ, ఏపీఎం, వ్యవసాయ అధికారి, ఎంపిడిఓల తోపాటు ఇతర మండల స్థాయి అధికారులందరూ ప్రజావాణిలోని ఉండి ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరిస్తారని, ప్రజావాణి దరఖాస్తులను జిల్లా స్థాయిలలోగా వెబ్సైట్లో అప్లోడ్ చేయడం జరుగుతుందని, ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదేశించారు. మండల స్థాయి



లో 15 రోజులైనా పరిష్కారం కానీ ఫిర్యాదులను జిల్లా స్థాయికి రావాలని సూచించాలని, ప్రజావాణి కార్యక్రమానికి గ్రామపంచాయతీ కార్యదర్శుల సేవలను ఉపయోగించుకోవాలని, అన్ని పనుల్లో వారిని పూర్తిస్థాయిలో భాగస్వామ్యం చేయాలని అన్నారు. మండల స్థాయి ప్రజా వాణి వ్యవస్థను పటిష్టం చేయడంలో భాగంగా వచ్చే సోమవారం జిల్లా స్థాయిలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నామని, తనతోపాటు, అదనపు కలెక్టర్లు, జిల్లా స్థాయి అధికారులు అందరూ మండలాలలో నిర్వహించే ప్రజావాణిపై దృష్టి సారిస్తున్నందున, ప్రజావాణి కార్యక్రమం ఉండదని తెలిపారు. గ్రామాలలో ప్రభుత్వ పథకాలను సక్రమంగా అమలు చేసేందుకు జిల్లా అధికారులు ముందస్తు ప్రణాళికను తయారు చేసుకోవాలని, ప్రతివారం వీటిపై సమీక్షించాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విద్య, వైద్యం, ఆరోగ్యం, వ్యవసాయం, పౌరసరఫరాలు ,సంక్షేమం తదితర శాఖల అధికారులతో సమీక్షించారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర ,ఆర్డీవోలు ,జిల్లా అధికారులు, మండలాల ప్రత్యేక అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## గరిడేపల్లి వాసవి,వనిత క్లబ్‌ల అధ్యక్షుల నూతన ఎంపిక

**వాసవి క్లబ్ అధ్యక్షునిగా గెల్లి సతీష్ కుమార్**
**వనిత క్లబ్ అధ్యక్షురాలిగా పోలిశెట్టి ధనలక్ష్మి**
**వాసవి క్లబ్ అంతర్జాతీయ అడిషనల్ ట్రెజరర్ తెడ్ల జవహర్ బాబు**



గరిడేపల్లి జూన్ 18 (ప్రజా జ్యోతి): వాసవి,వనిత క్లబ్ ల తమ సేవలను విస్తరించాలని, మరింతగా పేద ప్రజలకు సేవలను అందించాలని వాసవి క్లబ్ అంతర్జాతీయ అడిషనల్ ట్రెజరర్ తెడ్ల జవహర్ బాబు అన్నారు.మంగళవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల సాయిబాబా దేవాలయ ప్రాంగణంలో వాసవి క్లబ్,వనితా క్లబ్ అధ్యక్షుల ఎంపిక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వాసవి క్లబ్ అంతర్జాతీయ అడిషనల్ ట్రెజరర్ తెడ్ల జవహర్ బాబు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 1800 క్లబ్ లలో లక్ష మంది సభ్యులతో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సేవలందించడం జరుగుతుందన్నారు.అంతేకాకుండా ఆర్యవైశ్యులు ప్రతి సేవలో అందరికీ ఆదర్శంగా నిలవాలన్నారు. సమాజసేవే లక్ష్యంగా అట్టడుగు వర్గాలకు చేయూతనందించడం, సేవా కార్యక్రమాలలో లక్షలాదిమంది సభ్యులు వేలకోట్ల రూపాయలు వెచ్చించి ఉత్తమ సేవ అవార్డు రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకున్న ఘనత కేవలం వాసవి క్లబ్ కు మాత్రమే దక్కిందన్నారు. ప్రభుత్వం సహాయం చేయలేని చోట వాసవి క్లబ్ వంటి స్వచ్ఛంద సంస్థలు సహాయం చేసి ప్రజలను ఆదుకోవాలని సూచించారు.వాసవి క్లబ్ ల ద్వారా నిరుపేద ఆర్యవైశ్య కుటుంబాలకు వ్యాపారం కోసం వడ్డీ లేని రుణాలు ఇవ్వడం హర్షణీయమని అన్నారు. చనిపోయిన ఆర్యవైశ్య కుటుంబానికి వాసవి కుటుంబ సంక్షేమ పథకం ద్వారా ఐదు నుండి పది లక్షల వరకు సహాయం చేయడం చాలా గొప్ప విషయమన్నారు.అనంతరం వాసవి క్లబ్ వనిత క్లబ్ కమిటీలతో ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది. మండల వాసవి క్లబ్ అధ్యక్షునిగా గెల్లి సతీష్ కుమార్,ప్రధాన కార్యదర్శిగా ఇల్లెంద్ర సురేష్, కోశాధికారిగా ఈగ వెంకటేశ్వర్లు, వనిత క్లబ్ అధ్యక్షురాలిగా పోలిశెట్టి ధనలక్ష్మి,ప్రధాన కార్యదర్శిగా ఇల్లెంద్ర కల్పన,కోశాధికారిగా గిల్లి పుష్పలత లు ప్రమాణస్వీకారం చేసినారు.ఈ కార్యక్రమంలో రాచర్ల కమలాకర్, రాచకొండ విజయలక్ష్మి,వీరవెల్లి పద్మావతి,కొత్త లక్ష్మణ్,వీరవిల్లి శ్రీలత,తొడుపునూరి కృష్ణమూర్తి, పోలిశెట్టి పెద్దబాబు,శ్రీరంగం ప్రసాద్,శ్రీరంగం రత్నాకర్,బొడ్ల హనుమంతరావు, శ్రీరంగం కవిత, నరసింహారావు, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## సీసీకెమెరాల ఏర్పాటుకు నూతి సైదులు ముదిరాజ్ కృషి

**దొంగతనాలు హరికట్టడమే లక్ష్యం**
**సీసీ కెమెరాలు ఏర్పాటు**



చిట్యాల జూన్ 18(ప్రజాజ్యోతి): నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గం చిట్యాల మున్సిపాలిటీలో 1వ వార్డు శివనేనిగూడెం లో సీసీ కెమెరాల ఏర్పాటు కు ఎమ్మెల్యే వేముల వీరేశం అభిమాని నూతి సైదులు ముదిరాజ్ కృషి చేశారు. చుట్టూ ప్రక్కల గ్రామాలు, ప్రాంతాలలో గుర్తు తెలియని వ్యక్తులు సంచరిస్తూ, అనుమానితులు గా గుర్తించడంతో దొంగతనాలు జరిగే అవకాశం ఉన్నందున, పరిణామాలు దృష్టిలో పెట్టుకొని సీసీ కెమెరాలు కావాలని కోరగా వెంటనే సైదులు స్పందించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించారు. ప్రజా సేవలో ముందుకు వచ్చి తన వంతుగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన నూతి సైదులు కి వార్డు ప్రజలు, నాయకులు, తదితరులు అభినందనలు తెలియజేశారు.

## గాలి దుమారానికి కూలిన విద్యుత్ స్తంభం



హుజూర్ నగర్ జూన్ 18 (ప్రజా జ్యోతి): గాలి దుమారానికి విద్యుత్ స్తంభం విరిగి కింద పడిపోయింది. మంగళవారం కురిసిన భారీ వర్షానికి పెద్ద ఎత్తున ఈదురు గాలులు రావడంతో పట్టణంలోని గోవిందపురం నందు తీగలపై చెట్లు పడడంతో విద్యుత్ స్తంభం విరిగి రోడ్డుమీద పడిపోయింది. ఈదురుగాలుల సమయంలో సంఘటన స్థలంలో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది.ఈ గాలి దుమారానికి సుమారు నాలుగు గంటలు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.పట్టణంలో భారీ వర్షం కురవడంతో మెయిన్ రోడ్డు,శాంతి స్థూపం సెంటర్లో వర్షపు నీరు మోకాళ్ళ లోతు నిలిచి రొడ్డులు జలమయమయ్యాయి.

# అంగన్వాడిల వేతనాలు పెంచాలి

## ఏఐటియుసి డిమాండ్



కొండమల్లేపల్లి, జూన్ 18, ప్రజా జ్యోతి: అంగన్వాడి టీచర్లకు, హెల్పర్లకువేతనాలు,రిటైర్మెంట్ బెనిఫిట్ టీచర్ 10 లక్షలు, హెల్పర్ కు ఐదు లక్షలు ఇవ్వాలని ఏఐటియుసి అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ డిమాండ్ చేస్తుంది. మంగళ వారం రోజున ఏఐటియుసి ఆధ్వర్యంలో మల్లేపల్లి సిడిపిఓ కార్యాలయంలో మెమోరాండం సమర్పించడం జరిగింది. ఈసందర్భంగా అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షురాలు కోట్ల శోభ మాట్లాడుతూ గతంలో 24 రోజుల సమ్మె చేసినప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచుతామని, వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చారని వాటిని వెంటనే అమలు చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో చెప్పిన విధంగా నెలకు 18000 అంగన్వాడీలకు వేతనం చెల్లించాలని కోరారు. రిటైర్మెంట్ బెనిఫిట్ ప్రస్తుతం హెల్పర్ కు 50 వేలు టీచర్లకు లక్ష రూపాయలు ఇవ్వడం అన్యాయమని అన్నారు. గతంలో 24 రోజుల సమ్మె చేస్తే నేటికీ సమ్మె కాలము వేతనం చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు రోజురోజుకు పని భారం పెరుగుతుంది తప్ప వేతనాల పెరగడం లేదని ఆందోళన తెలిపారు. ప్రభుత్వ వెబ్సైట్లో అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా నమోదు చేయడం వల్ల ఎలాంటి సంక్షేమ పథకాలు నోచుకోవడం లేదని అన్నారు.ప్రభుత్వము ప్రవేశపెట్టే అన్ని సంక్షేమ పథకాలకు అంగన్వాడి టీచర్లను, ఆయాలను అర్హులుగా ప్రకటించాలని కోరారు.నూతన ప్రభుత్వం తక్షణమే అంగన్వాడీలతో చర్చలు జరిపి వేతనాలు పెంచి, సమస్యలు పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ నాయకులు అంజలి, విజయలక్ష్మి,పద్మ,,విజయ భారతమ్మ, కవిత, తదితరులు పాల్గొన్నారు.

# కూతురుని వేదిస్తున్నాడని అల్లుడిని కొట్టటంతో అల్లుడు మృతి

పాలక వీడు, జూన్ 18(ప్రజా జ్యోతి ): మూసిఒడ్డు సింగారం గ్రామానికి చెందిన ఆరుట్ల చిరంజీవి తండ్రి సోమయ్య, వయస్సు 41 సం!! గుడుగుంట్ల పాలెం గ్రామానికి చెందిన రాయి అరుణ ను 2009 లో ప్రేమ వివాహం చేసుకున్నాడు. గత లాక్ డౌన్ నుండి చిరంజీవి ఏపని కి వెళ్లకపోవడం తో అరుణ ప్రయివేట్ స్కూల్ లో పనిచేస్తుండటము తో భర్త అనుమానం తో వేధిస్తూ స్కూల్ మాన్పించిగా పెద్దల సమక్షంలో రాజీ పడినారు. తేది 17/18.06.2024న మంగళ వారం రోజున 1.30 గంటల సమయమున, అరుణ వద్దకు తన అత్తవారింటి కి గుడుగుంట్లపాలెం కు వెళ్ళగా, అక్కడ అరుణ తరుపు బందువులు చిరంజీవి తో గొడవ పడి, తాళ్ళతో కట్టివేసి కర్రలు, రాళ్ళు, చేతులతో విచక్షణ రహితంగా కొట్టడముతో కుడి కాలు విరిగి, ఎడమ కాలు, ఇతర శరీర భాగాలకు రక్తం తో గాయాలు కావడంతో అక్కడికక్కడే మరణించాడు. మృతుడు రెండో అన్న ఆరుట్ల నరేందర్ ఇచ్చిన ధరకాస్తు పై కేసు నమోదు చేయగా సర్కిల్ ఇన్స్ పెక్టర్ ,జి.చరమంద రాజు కేసు విచారణ చేపట్టి నారని తెలిపారు.







# బ్యాంక్ అగ్రగామిగా నిలుపుతా

## తమ ప్యానెల్ అభ్యర్థులను గెలిపించాలి

## చైర్మన్ అభ్యర్థి తడక రమేష్

భూదాన్ పోచంపల్లి, జూన్ 17 (ప్రజాజ్యోతి): దీ- పోచంపల్లి కో-అపరేటివ్ అర్బన్ బ్యాంక్ సేవలను ఖాతాదారులకు అందిస్తు బ్యాంక్ ను అగ్రగామిగా నిలుపుతానని బ్యాంక్ చైర్మన్ అభ్యర్థి తడక రమేష్ అన్నారు. మంగళవారం రోజున అర్బన్ బ్యాంక్ ఎన్నికల ప్రచారంలో భాగంగా చైర్మన్ అభ్యర్థి తడక రమేష్ తన ప్యానల్ సభ్యులతో కలిసి ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని ముమ్మరంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క ఓటర్ తనకు తన ప్యానల్ సభ్యులకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ప్యానెల్ సభ్యులు కొంగరి వెంకటేష్,ఏలే హరి శంకర్, కొండమడుగు ఎల్లస్వామి, విడం జయప్రకాష్, కర్నాటి భార్గవి రాపోలు వేణు, కడివేరు కవిత మంగళపల్లి రాజా రమేష్, పల్లది యాదగిరి, తాటి నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# బ్యాంక్ అభివృద్ధికి మద్దతు ఇవ్వాలి

## చైర్మన్ కర్నాటి వెంకట బాలసుబ్రమణ్యం



భూదాన్ పోచంపల్లి, జూన్ 18 (ప్రజాజ్యోతి):ది- పోచంపల్లి కో-అపరేటివ్ అర్బన్ బ్యాంక్ అభివృద్ధికి నిరంతరం కృషి చేశామని మరోసారి అవకాశం ఇచ్చి ఆశీర్వదించాలని అర్బన్ బ్యాంక్ ప్రస్తుత చైర్మన్ కర్నాటి వెంకట బాలసుబ్రమణ్యం ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. పట్టణ కేంద్రంలో మంగళవారం నిర్వహించిన అర్బన్ బ్యాంక్ ఎన్నికల ప్రచారంలో భాగంగా తమ పానల్ సభ్యులతో కలిసి ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకును పూర్తిస్థాయిలో అభివృద్ధి పరచడానికి సిద్ధంగా ఉన్నానని ప్రతి ఓటర్ని కలిసి మరొకసారి అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పానల్ సభ్యులు గుండు కావ్య మధు, చిక్క కృష్ణ, ఏలే సుధాకర్, కుడికాల బలరాం, పోవనపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# నల్గొండ జిల్లా నూతన కలెక్టర్ సి నారాయణరెడ్డిని సత్కరించిన బంజారా నాయకులు

## సి నారాయణరెడ్డి గతంలో జాయింట్ కలెక్టర్గా బాధ్యతలు నిర్వహించి నేడు జిల్లా కలెక్టర్గా రావడం సంతోషకరం

నల్లగొండ కలెక్టరేట్ జూన్ 18, (ప్రజా జ్యోతి): నల్గొండ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన సి.నారాయణరెడ్డి నీ మంగళవారం వారి చాంబర్లో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి బంజారా సాంప్రదాయంలో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. సి నారాయణ రెడ్డి గతంలో నల్గొండ జిల్లా జాయింట్ కలెక్టర్ గా పని చేసిన అనుభవం జిల్లా కలెక్టర్గా రావడం సంతోషకరమని వారి నేతృత్వంలో ప్రజలకు మేలు జరుగుతుందని బంజారా నాయకులు ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షులు ఆంగోతు ప్రవీణ్ నాయక్, కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కేళావత్ నగేష్ నాయక్ అన్నారు. కలెక్టర్ ను కలిసిన వారిలో సంఘం లీగల్ అడ్వైజర్ నాగార్జున, ఉపాధ్యక్షులు అమర్ సింగ్ నాయక్, సీనియర్ నాయకులు డిసిసి ప్రధాన కార్యదర్శి ధరావత్ బాల్ సన్ నాయక్, లంబాడా హక్కుల పోరాట సమితి రాష్ట్ర కో కన్వీనర్ సక్రు నాయక్, ప్రచార కార్యదర్శి రమావత్ రవి నాయక్ , మాజీ సర్పంచ్ నరసింహ నాయక్, తదితరులు ఉన్నారు.



# నేడు హుజూర్‌నగర్ నియోజకవర్గంలోలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పర్యటన

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

హుజూర్ నగర్ జూన్ 18 (ప్రజా జ్యోతి): హుజూరు నగర్ శాసనసభ్యులు రాష్ట్ర పౌరసరపాల , ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి నేడు హుజూరు నగర్, నియోజక వర్గంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. బుదవారం హుజూర్ నగర్ నియోజకర్గంలోనీ ఫనిగిరి రామస్వామి గట్టు వద్ద రూ.40 కోట్లతో నూతన ఐటిఐ కళాశాల భవన నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేసి చింతల పాలెం మండలం లోని దొండపాడులో రూ.20 కోట్లతో దొండపాడు - 9 కొత్త డబుల్ రోడ్డు నిర్మాణం, రోడ్డు విస్తరణ పనులకు శంఖుస్థాపనతో పాటు దొండపాడులో నూతనంగా ప్రతిపాదన చేసిన రెండవ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ పై రైతులతో చర్చా కార్యక్రమం నిర్వహిస్తారు.అనంతరం హుజూర్ నగర్ మండలం లింగగిరిలో రూ.20 కోట్లతో హుజూర్ నగర్ - యాతవాకిళ్ళ కొత్త డబుల్ రోడ్డు నిర్మాణం, రోడ్డు విస్తరణ పనులకు శంఖుస్థాపనచేసి నేరేడు చర్ల మండలం చిల్లేపల్లి లో రూ.20 కోట్లతో చిల్లేపల్లి - సోమారం కొత్త డబుల్ రోడ్డు నిర్మాణం, రోడ్డు విస్తరణ పనులకు శంఖుస్థాపనచేస్తానన్నారు. కోదాడ నియోజక వర్గ పరిధిలోని చిలుకూరు మండలంలో రూ.16కోట్లతో చిలుకూరు -జెర్రిపోతులగూడెం కొత్త డబుల్ రోడ్డు నిర్మాణం, రోడ్డు విస్తరణ పనులకు శంఖుస్థాపన చేసి గణపవరం =లో రూ.10 కోట్లతో గరి డే పల్లి




మండలం కీతవారి గూడెం - మునగాల కొత్త డబుల్ రోడ్డు నిర్మాణం, రోడ్డు విస్తరణ పనులకు శంఖుస్థాపన చేయనున్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పర్యటన సందర్భంగా ఆయా శాఖల అధికారులు అందుబాటులో ఉండి అభివృద్ది పనుల శంకుస్థాపన కార్యక్రమాలు విజయవంతం చేయాలని మంత్రి కార్యాలయం నుండి మంగళ వారం ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొననున్నారు.




# లైంగిక వేధింపుల నిరోధ చట్టం అవగాహన సదస్సు

సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్ 18(ప్రజాజ్యోతి):మహిళా శిశు సంక్షేమ శాఖలోని మహిళా సాధికారత కేంద్రం వారు స్థానిక సూర్యాపేట పట్టణంలో గల మాంగళ్య షాపింగ్ మాల్ నందు పనిప్రదేశంలో లైంగిక వేధింపులు నిరోధ చట్టంపై అవగాహనా కల్పించడం జరిగింది.ఈ అవగాహనా కార్యక్రమంలో పాల్గొన్న మహిళా సాధికారత కేంద్ర%శీ% డిస్ట్రిక్ట్ మిషన్ కో ఆర్డినేటర్ చైతన్య మాట్లాడుతూ మాల్ నందు పనిచేస్తున్న మహిళలకు పని ప్రదేశంలో లైంగిక వేధింపుల నిరోధ చట్టం యొక్క ప్రాముఖ్యత తెలియచేస్తూ పదిమందికి మించి పనిచేస్తున్న ప్రతి ప్రదేశంలో ఏర్పాటు చేయవలసిన అంతర్గత పిర్యాదుల కమిటీ(ఐ సి సి) ఏర్పాటు గురుంచి మరియు స్థానిక పిర్యాదుల కమిటీ(ఎల్ సి సి) యొక్క అవశ్యకత దానియొక్క పరిధిని తెలియచేయడం జరిగింది.అదేవిదంగా ఆ కమిటీల పనితీరుని వివరించడం జరిగింది టోల్ ఫ్రీ నెంబర్ తెలియచేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాంగళ్య షాపింగ్ మాల్ మేనేజర్ రవి మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ రేవతి వినోద్ ఫైనాన్సియల్ లిటరసి తేజస్విని మరియు షాపింగ్ మాల్ మేనేజర్2 సౌరాబ్ మరియు షాపింగ్ మాల్ సిబ్బంది పాల్గొన్నారు.

# భూముల మార్కెట్ విలువ పెంపు కోసం సమీక్ష

కోదాడ టౌన్ జూన్ 18 (ప్రజాజ్యోతి) : వ్యవసాయ భూముల మార్కెట్ విలువ పెంపుపై కోదాడ ఆర్డిఓ సిహెచ్ సూర్యనారాయణ అధ్యక్షతన కోదాడ ఆర్డిఓ కార్యాలయంలో డివిజన్ లోని అన్ని మండలాల తాసిల్దారులు ఎంపీడీవో మున్సిపల్ కమిషనర్ల తో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు భూముల మార్కెట్ విలువ పెంపు కోసం కార్యాచరణ సిద్ధం చేయాలన్నారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రమాదేవి తాసిల్దార్లు ఎంపీడీవోలు ఉన్నారు.



# అక్రమంగా పుస్తకాలు విక్రయిస్తున్న గౌతమ్ మోడల్ స్కూల్

## ఎన్ ఎస్ యు ఐ నాయకుల ఫిర్యాదు మేరకు పుస్తకాలను విక్రయిస్తున్న గదిని సీజ్ చేసిన ఎం ఈ ఒ






భువనగిరి,జూన్ 18 (ప్రజాజ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని గౌతమ్ మోడల్ హైస్కూల్లో అక్రమంగా పుస్త కాలను అధిక ధరలకు విక్రయిస్తున్నందునతల్లి దండ్రులు ఎన్ ఎస్ యు ఐ నాయకులకు ఫిర్యాదు చేయడం జరిగింది.ఈ మేరకు ఎన్ ఎస్ యు ఐ నాయకులు, గౌతమ్ మోడల్ స్కూల్ ఆవరణలో తనిఖీ చేయగా పుస్తకాలు అమ్ము చున్న గదిని సందర్శించి కలెక్టర్,డీఈవో గార్లకు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేయగా వెంటనే స్పందించి ఎంఈఓ,నాగవర్ధన్ రెడ్డి,ని స్కూల్ వద్దకు పంపించి పుస్తకాలు విక్రయిస్తున్న గదిని సీజ్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రైవేట్ స్కూళ్లలో అక్రమంగా పుస్తకాలను విక్రయిస్తున్నారని అడ్డగోలు గా విద్యార్థుల తల్లి దండ్రుల,నుండి ముక్కు పిండి మరీ వేల లక్షల రూపాయలు ఫీజు లు వసూలు చేస్తున్నారని ఆగ్రహం,వ్యక్తం చేసారు.కనీసం ప్రయివేట్ పాఠశాల లో విద్యార్థులు ఆడుకోవడానికి ఆట స్థలం కూడ లేదనిఎటు వంటి తనిఖీలు నిర్వహించ కుండ విద్య శాఖః అధికారులు పర్మిషన్ లు ఇస్తున్నారని అన్నారు.వెంటనే అధికారులు ప్రత్యేక దృష్టి సారించి అలాంటి స్కూళ్లపై,తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.లేదంటే ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తా మని విద్యార్థులకు, హెచ్చరించారు.అదే విద్యార్థుల కు వారి తల్లిదండ్రులకు ఎన్ ఎస్ యు ఐ ఎప్పుడు అండగా, ఉంటుందని ఎక్కడ ఎలాంటి సమస్య ఉన్న తమ దృష్టికి, తీసుకువస్తే వాటిని పరిష్క రించే దిశగా వెళ్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాకునూరి మహేందర్, ఎస్ యు ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సురుపంగ చందు, జిల్లా కార్యదర్శి పాండాల శరత్, పట్టణ ఉపాధ్యక్షులు కార్తీక్, ఎండి.అసద్,అబ్దుల్ కౌశిక్, సద్దామ్,జలీల్,ఫిరోజ్, ప్రసాద్, తేజ తదితరులు పాల్గొన్నారు.

# అభయాంజనేయ స్వామి దేవాలయంలో అన్నదానం



కోదాడ టౌన్ జూన్ 18 (ప్రజా జ్యోతి): కోదాడ పట్టణంలోని వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో కొలువై ఉన్న అభయాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం కావడంతోహొభక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆంజనేయ స్వామికి ఆకు పూజ, పంచామృత అభిషేకాలు, తిరొక్క పూలతో ప్రత్యేక అలంకరణ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దాతలు మంచి కంటి. గురుస్వామి, అరుణ, పూలవర్తి. సుజన్ కుమార్,రాగ శ్రీ,కందిబండ. ఉపేందర్ రావు,కృష్ణవేణి, శివ, పోలిశెట్టి. సురేష్, స్వాతి నెలవారి దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదానా న్ని దాతలు, ఆలయ కమిటీ సభ్యులు కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జూకురి అంజయ్య,ఆలయ సెక్రటరీ కోట. తిరుపతయ్య, అన్నదాన నిర్వాహకులు దేవరశెట్టి. హనుమంతరావుహొఆలయ కమిటీ సభ్యులు కృష్ణమూర్తి, సత్యం, బ్యాటరీ చారి, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులకు పౌష్టికాహారం అందించాలి

## ఎంపీటీసీ బోయ ఇందిరా సంజీవ



చౌటుప్పల్ జూన్ 18 ( ప్రజా జ్యోతి ) చిన్నరులకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలని పంతంగి ఎంపీ టీసీ బోయ ఇందిరా సంజీవ అన్నారు. మంగళవారం పంతంగి గ్రామంలోని అంగన్వాడి కేంద్రలను పంచాయతీ కార్యదర్శి చింతల శ్రీకాంత్తో కలిసి ఎంపీటీసీ బోయ ఇందిరా సంజీవ పరిశీ లించారు. అనంతరం చిన్నారుల వివరా లు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ద్వారా అందుతున్న పోషకాహర పథకాల లబ్ధిపై ఆరా తీశారు.చిన్నారుల నైపుణ్యాలను పరీక్షించారు. చిన్నారులతో కాసేపు ముచ్చటించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చింతల శ్రీకాంత్,అంగన్వాడీ టీచర్లు బోయ శిరీష,బోయ శోభరాణి,సూర్వి జయమ్మ,రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల అవరణంలో మొక్కలు నాటిన ఉపాధ్యాయులు, విద్యార్థులు

## మొక్కలు నాటడం వల్ల భావితరాలకు మేలు : గురువా రావు

## మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలి : అనిల్ కుమార్ రెడ్డి

చౌటుప్పల్ జూన్ 18 ( ప్రజా జ్యోతి ) మొక్కలు నాటడం వల్ల భావితరాలకు మేలు జరుగుతుందని దేవలమ్మ నాగారం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గురువా రావు అన్నారు. మంగళవారం దేవలమ్మ నాగారం ఉన్నత పాఠశాలలో మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి100 చెట్లను నాటారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు గురువా రావు మాట్లాడుతూ... రాబోయే తరాలు ఆరోగ్యంగా ఉండాలంటే మొక్కల పెంపకాన్ని విరివిగా చేపట్టాలన్నారు.మొక్కలను నాటడం అందరి భాధ్యత అన్నారు. ప్రతీ మొక్క వృక్షంగా ఎదిగే వరకు కాపాడే బాధ్యత తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. తెలుగు ఉపాధ్యాయుడు అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని పేర్కొన్నారు. మొక్కలను నాటడం వలన కాలుష్యం తగ్గుతుంద న్నారు.వాయు కాలుష్యాన్ని చెట్లు స్వీకరించి స్వచ్ఛమైన ఆక్సిజన్ను మనకు అందిస్తాయ న్నారు. పరిసరాల పచ్చదనంతో ప్రజల జీవనం ఆరోగ్యకరంగా, ఆనందకరంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఉద్యమ నాయకున్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి

నల్లగొండ జూన్ 18, (ప్రజా జ్యోతి) : నల్లగొండ బిఆర్ఎస్ పార్టీ,ఉద్యమ నాయకులు..ఫరీదోద్దీన్ గత కొంతకాలంగా అనారోగ్యంతో హైదరాబాద్ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొంది. ప్రస్తుతం నల్గొండలోని వారి నివాసంలో చికిత్స కొనసాగిస్తూ విశ్రాంతి తీసుకుంటున్నారు. నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి వారిని పరామర్శించి, ఆరోగ్య పరిస్థితి గురించి వాకబు చేశారు... త్వరగా వారికి పూర్తి స్వస్థత చేకూరాలని ఆకాంక్షించారు.. పట్టణ పార్టీ అధ్యక్షుడు భువనగిరి దేవేందర్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు జమాల్ ఖాద్రి, పట్టణ పార్టీ కార్యదర్శి సయ్యద్ జాఫర్, జాఫర్ పటేల్, నల్గొండ మండల పార్టీ అధ్యక్షులు దేప వెంకటరెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్, తవిటి కృష్ణ, కార్యదర్శి బడుపుల శంకర్, యూసుఫ్ బాయ్,మామిళ్ళ సైదులు తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.



# సమాజ స్థాపనే కమ్యూనిస్టుల లక్ష్యం

## సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోలిశెట్టి యాదగిరిరావు

మోతె జూన్ 18( ప్రజాజ్యోతి): సమ సమాజ స్థాపనకమ్యూనిస్టుల లక్ష్యం అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోలిశెట్టి యాదగిరిరావు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బుర్కా చర్ల గ్రామంలో నిర్వహించిన సిపిఎం పార్టీ మండల స్థాయి రాజకీయ శిక్షణ తరగతులకు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో దోపిడి, పీడన, వివక్షత, అణచివేత ఉన్నంతకాలం కమ్యూనిజం అజెయం గా






నిలుస్తుంది అన్నారు. దేశ భవిష్యత్తును మార్చేది సోషలిజమేనని అదే అంతిమ పరిష్కారం అన్నారు. పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై గర్జించేది కమ్యూనిస్టులేనని అన్నారు. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చి మూడోసారి అధికారంలోకి వచ్చిందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ బిఆర్ఎస్ ను ఓడించిన రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారాన్ని ఇచ్చారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిఐదు నెలలు నడుస్తున్నఇచ్చిన ఆరు హామీలలో కేవలం రెండు హామీలు మాత్రమే అమలు చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ తక్షణమే ఇచ్చిన హామీలన్నింటినీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం సీనియర్ నాయకులు పేరెల్లి ఈదయ్య శిక్షణ తరగతుల ప్రారంభ సూచికంగా పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. సిపిఎం మండల కార్యదర్శి మలుకూరి గోపాల్ రెడ్డి ప్రిన్సిపల్ గా వ్యవహరించిన ఈ శిక్షణ తరగతుల్లో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు మండల కమిటీ సభ్యులు కాంపాటి శ్రీను, కక్కిరేణి సత్యనారాయణ, కిన్నెర పోతయ్య, కొండా రాములు, నాగం మల్లయ్య, బూడిద లింగయ్య, జంపాల స్వరాజ్యం, ఎర్రబోయిన మాల్సూర్, వెలుగు మధు చేగువేరా, కొండ భాస్కర్,దోసపాటి శ్రీను, పళ్ళ మరియమ్మ, వాడగల సామ్రాజ్యం, జెర్రిపోతుల లక్ష్మమ్మ, రామచంద్రు, జాన్ వెస్లీ, బోడపట్ల హుస్సేన్తదితరులు పాల్గొన్నారు.

## విద్యా హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

### మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి. బాణాల అబ్రహం



నడిగూడెం, జూన్ 19, ప్రజా జ్యోతి: ప్రభుత్వ, కార్పోరేట్ విద్యా సంస్థల్లో విద్య హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి బాణాల అబ్రహం మాదిగ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వం కేజీ టు పీజీ విద్యను విద్యార్థులకు అందిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచినప్పటికీ, పది సంవత్సరాల పరిపాలనలో మాయమాటలు చెప్పి మోసం చేసిందని ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా గత ప్రభుత్వం సుమారు 12000 పాఠశాలను మూసివేసిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా బడుగు బలహీన వర్గాల పిల్లలే సరైన విద్య అంధక అన్ని రంగాలలో వెనుకబడ పోతున్నారని నాణ్యమైన విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ప్రభుత్వ ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలల్లో 25% సీట్లను నిరుపేదలకు చెందిన విద్యార్థులకు ఉచితంగా కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇటీవల బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన విద్య విధానం చట్టం విద్యను నిర్వీర్యం చేసేలా ఉందని ఆరోపించారు .

ఈ విద్యా హక్కు చట్టం దేశంలోని కొన్ని రాష్ట్రాల్లోనే అరకొరగా అమలవుతుందని అన్ని రాష్ట్రాల్లోనూ అమలు చేయాలని , ప్రభుత్వాలు నాణ్యమైన విద్య అందేలా చూడాలన్నారు. ఈ నెల 19 న హైదరాబాద్ లో సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగే రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు. పాత్రికేయుల సమావేశంలో జిల్లా కార్యదర్శి కందుకూరి వీరబాబు నడిగూడెం మండల అధ్యక్షులు బందారు గురవయ్య, కె వీరబాబు , బాణాల పెద్ద వీరబాబు , తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## నేడే మండల సర్వసభ్య సమావేశం

### ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు



నడిగూడెం, జూన్ 19 ,ప్రజా జ్యోతి: నేడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు సర్వసభ్య సమావేశం కలదు ,కావున మండల అన్ని శాఖల అధికారులు సమయానికి హాజరుకావాలని ఇట్టి సమావేశానికి గౌరవ శాసనసభ్యురాలు నలమద ఉత్తం పద్మావతి రెడ్డి గారు విచ్చేయుచున్నారని తెలిపారు సమావేశ అనంతరం కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం నడిగూడెం మండల లబ్ధిదారులకు అందించనున్నారు అని ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు ఒక ప్రకటనలో తెలియజేశారు

## నేడు సర్వసభ్య సమావేశం

మునగాల జూన్ 18 (ప్రజాజ్యోతి):మునగాల మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో జనరల్ బాడీ సమావేశం జరుగుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోదాడ ఎమ్మెల్యే నల్లమాద ఉత్తం పద్మావతి రెడ్డి హాజరవుతారని మండలంలోని అన్ని శాఖల అధికారులు సకాలంలో పాల్గొనాలని మునగాల మండల అభివృద్ధి అధికారి రమేష్ దీన్ దయాల్ ఒక ప్రకటనలో తెలిపారు.

## వరిపంటలో మెలకువలపై రైతులకు అవగాహన





పెన్ పహాడ్ ప్రతినిధి జూన్ 18(ప్రజా జ్యోతి): మండల కేంద్రం లోని రైతు వేదికలో రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వానాకాలంలో వరి పంటలో మెలకువలు గురించి డాక్టర్ ఎల్ కృష్ణ ప్రధాన శాస్త్రవేత్త వరి పంటను వివరించడం జరిగింది,డాక్టర్ నగేష్ కుమార్ ప్రధాన శాస్త్రవేత్త మొక్కజొన్న పంటలో మెలకువలు గురించి వివరించడం జరిగింది. ఆర్గానిక్ వరి వ్యవసాయంలో ఐ సి ఏ ఆర్ అవార్డు గ్రహీత రైతు శ్రీమతి లావణ్య నాగర్ కర్నూల్ జిల్లా నుంచి వారి యొక్క అనుభవాలను తెలియజేయడం జరిగింది. సంగారెడ్డి జిల్లా జి జనార్ధన్ అనే రైతు వరి సాగులో వారి యొక్క అనుభవాల గురించి చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో రైతులు శాస్త్రవేత్తల యొక్క సూచనలు సలహాలు పాటించి అధిక దిగుబడి పొందాలని సూచించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి జి శ్రీధర్ మండల వ్యవసాయ అధికారి బి.కృష్ణ సందీప్, క్లస్టర్ ఏ ఈ ఓ డి.సంధ్య సూర్యపేట డివిజన్ వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులు ఎర్రంశెట్టి మురళి, ధరావత్ నగేష్ , రంగినేని శంకరయ్య, రమేష్,భూక్య లాలు పాల్గొన్నారు.



## తెలుగుదేశం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

నాంపల్లి,జూన్,18(ప్రజాజ్యోతి):మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షురాలు మొగుదాల పార్వతమ్మ అధ్యక్షతన మంగళవారం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి బడుగు లక్ష్మయ్య హాజరై మీడియా సమావేశంలో ప్రసంగించారు. తెలుగుదేశం పార్టీ ద్వారానే అభివృద్ధి సాధ్యమని కార్యకర్తలకు సూచించారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు నిరంతరం శ్రమించాలని తెలిపారు. గ్రామస్థాయి నుండి గ్రామ కమిటీలు వేయాలని మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులకు దిశా నిర్దేశం చేయడమైనది. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మంగి మహేష్, ఉపాధ్యక్షులు మేకల యాదగిరి, దానబోయిన నరేష్, పులిజాల శేఖర్, చౌటుప్పల్ మండల ప్రధాన కార్యదర్శి వర్కాల వెంకటేశం గౌడ్, పాశం రఘుపతి, సుంకర జంగయ్య గౌడ్, తడక కోటేశ్వర్, గుర్రం నరసింహ, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## కోదండ రామస్వామి భూముల కౌలు వేలం పాట



చిలుకూరు జూన్ 18 (ప్రజా జ్యోతి): చిలుకూరులోని శ్రీ కోదండరామ స్వామి దేవాలయ భూముల కౌలు వేలం నిర్వహించారు. 30 ఎకరాలకు 7 లక్షల 15 వేల రూపాయలు పాట పాడి కాసాని రామస్వామి, బొంత శివాజీ, మండవ వెంకటేశ్వర్లు, ఆరె రామారావు దక్కించుకున్నారు. వాటిలో సగం పైకాన్ని చెల్లించారు. కౌలు వేలం రెండు సంవత్సరాలు ఉంటుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ అధికారులు కొండారెడ్డి, మృత్యుంజయ శాస్త్రి, రైతులు పాల్గొన్నారు.

## వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక ఏర్పాటు

కోదాడ టౌన్ జూన్ 18 ( ప్రజా జ్యోతి): విద్యుత్ సరఫరాలో వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్య పరిష్కారం కోసం వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికను ఏర్పాటు చేసినట్లు ఎస్ పీడీఎల్ హుజూర్ నగర్ డీఈ ఎన్ వెంకట నర్సయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం కోదాడ సబ్ డివిజన్ కార్యాలయంలో విద్యుత్ వినియోగదారుల సమస్య పరిష్కారం కోసం ప్రత్యేక కోర్టు హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ ఫోరంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం, హెచ్చుతగ్గులు, మీటర్, బిల్లుల సమస్యలతో పాటు కొత్త సర్వీసు మంజూరిలో జాప్యం, యాజమాన్య బదిలీ, ట్రాన్స్ ఫార్మర్ల మార్పిడి వంటి సమస్యలపై ఫిర్యాదు చేయవచ్చని, ఈ అవకాశాన్ని రైతులు, వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని డీఈ సూచించారు.

# ఎస్ఐ ముందే పురుగుల మందు తాగి రైతు ఆత్మహత్యయత్నం

**కేసు విషయంలో ఇచ్చింది పెట్టారని బాధితుడి ఆరోపణ**





నిడమనూరు, జూన్ 18(ప్రజాజ్యోతి): ఓ కేసు విషయంలో మనస్థాపానికి గురైన ఓ రైతు, పోలీస్ స్టేషన్లో ఎస్ ఐ ముందే పురుగుల మందు త్రాగి...ఆత్మహత్యకు పాల్పడిన ఘటన నిడమనూరు మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది . స్థానికులు, పలువురు తలిపిన ప్రకారం నిడమనూరు మండలం ఎర్రబెల్లి గ్రామానికి చెందిన తుంగతుర్తి వెంకటాచారి అనే రైతు, జూన్ 11న అర్ధరాత్రి మాడ్గులపల్లి మండలం ధర్మాపురం గ్రామానికి చెందిన దాసోజు కనకాచారి అతని సోదరులు ధనుంజయ చారికి సేద్యం చేసుకుంటున్న పొలం మీదకు వెళ్ళి వాడు వేసిన పంటను నాశనం చేయడంతో పాటు హద్దు కోసం మీద ..హద్దు కోసం పాతిన స్తంభాలను కూడ విరగొట్టాడు ఈ ఘటనపై వెంకటాచారిపై అతనికి వరుసకు అల్లుడు అయ్యే కనకాచారి...ఈ నెల 13న నిడమనూరు పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేయడంతో ఎస్ ఐ గోపాల్ రావు కేసు నమోదు చేశాడు .ఈ విషయంలో ఎస్ ఐ గోపాల్ రావు వెంకటాచారిని పిలిపించి ఆయన చెప్పే మాటలు వినకుంటే ఇబ్బంది పెట్టాడని...ఆరోపణలతో వెంకటాచారి మంగళవారం ఉదయం నిడమనూరులో వరి పొలానికి వాడే పురుగుల మందును కొనుగోలు చేసి, బస్టాండు సమీపంలో కొంచెం సేవించి, మిగిలిన దాంతో స్టేషనుకు వచ్చాడు. అదే సమయానికి ఎస్ ఐ గోపాల్ రావు బయటకు రాగానే ఆయన ముందే మిగిలిన కొంచెం త్రాగుతుండగా, పోలీసులు అపి వెంటనే నిడమనూరులోని ఆర్ఎంపీ వైద్యుడి దగ్గరికి తీసు కెళ్ళాడు వెంటనే అక్కడి నుంచి 108లో మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ వెంటిలేటర్ పరికరం లేదని..అక్కడి నుంచి మళ్ళీ నల్గొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వైద్యులు తాగిన క్రిమిసంహారక మందును బయటకు కక్కించి చికిత్స అందిస్తున్నారు .ఆరోగ్య పరిస్థితి కొంచెం విషమంగానే ఉందని.. అతని కుటుంబసభ్యులు బంధువులు పేర్కొన్నారు. వెంకటాచారి స్తంభాలు విరగొట్టిన పొలం గతంలోనే దాసోజు కనుక చారి అతని సోదరులకు మాత్రం అమ్మినా, కొన్ని కారణాల వల్ల వారి పేరు మీద రిజిస్ట్రేషన్, పొలాన్ని మాత్రం కనకాచారి అతని సోదరులే పేర చేసుకుంటున్నారని గ్రామస్థులు తెలిపారు . ఆ పొలం తన కూతురు పేరు మీదనే ఉందని, నేను వారికి అమ్మలేదని వెంకటాచారి వాధిస్తున్నాడని ఈ విషయం పై వెంకటాచారిపై కేసు నమోదు అవ్వగా పెద్దమనుషుల సమక్షంలో మాట్లాడుకోగా సమస్య సద్దుమనిగనట్లు తెలిసింది. కానీ వెంకటాచారి తన తమ్ముడిపై కూడ గత ఆదివారం ఓ ఫిర్యాదు ఇచ్చిన ఎస్ఐ గోపాల్ రావు పట్టించుకోలేదని, తనపై కేసు చేశారు.. కానీ తన ఫిర్యాదు పట్టించుకోలేదనే విషయంలో అతను మనస్తాపానికి గురై అత్మహత్యకు యత్నించి ఉంటాడని, కొందరు తెలిపారు.

**వేదింపులు అనేవి అవాస్తవల, ఫిర్యాదు మేరకు పిలిచి మాట్లాడం: ఎస్ఐ గోపాల్ రావు**

వెంకటాచారిని తాను వేదించారంటున్న మాటలు అవాస్తవని, అతనిపై వచ్చిన ఫిర్యాదు మేరకే పిలిపించి మాట్లామని తెలిపారు .సమస్య పెద్ద మనుషుల సమక్షంలో పరిష్కరించుకున్నారని తెలియడంతో, అతను ఎందుకు ఇలా చేశాడో తమకే అర్థం కావట్లేదని ఎస్ఐ గోపాల్ రావు తెలిపారు. వెంకటాచారి ఫిర్యాదు పట్ల నిర్లక్ష్యం వహించడంతో కూడ వాస్తవం లేదు..అతను ఎవరిపై ఎటువంటి పిర్యాదు చేయలేదని తెలిపారు.



## వర్షాలు బాగాకురియాలని వరుణ దేవునికి ప్రత్యేక పూజలు

నార్కట్ పల్లి 18( ప్రజా జ్యోతి) వ్యవసాయాన్ని నమ్ముకుని అన్నమో రామచంద్ర అంటూ అనుమతిస్తున్న ప్రజలు, పెట్టుబడి సాహాయం కోసం రాత్రనక పగలనక, వ్యవసాయం నమ్ముకున్న వరుణ దేవుడు మాత్రం చిన్న చూపు చూస్తున్నారని, మండల పరిధిలోని చెరువుగట్టు తాజా మాజీ సర్పంచ్ మల్ల బాలకృష్ణ, మంగళవారం గ్రామ దేవతల వద్ద బొడ్రాయి, సమీపంలో బోనం సమర్పించి, గ్రామంలోని మహిళలచేత నీళ్లు పోసి మొక్కలు తీర్చుకున్నారు.

## కోదాడ సబ్ డివిజన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక ఏర్పాటు

చిలుకూరు జూన్ 18 (ప్రజా జ్యోతి): ది 19.06.2024 నాడు కోదాడ సబ్ డివిజన్ పరిధి లోని విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కొరకు ప్రత్యక కోర్ట్ హైదరాబాద్ వారు ఉదయం 11:00 నుండి 2:00 వరకు ఇట్టి కార్యక్రమము కోదాడ సబ్–డివిజన్ ఆఫీస్ ఆవరణలో నిర్వహించుచుతున్నారు. కావున ఇట్టి అవకాశని కోదాడ టౌన్,కోదాడ రూరల్ ,చిలుకూరు ,మేళ్లచెరువు మరియు చింతలపాలెం మండల పరిధిలోగల వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోగలరు ఎం.వెంకన్న ఏడి ఈ/ ఒపి/ కోదాడ తెలిపారు.

## వర్ష బీభత్సం

**భారీ ఈదురుగాలులతో కూడిన వాన**
**పలు గ్రామాల్లో పొంగిన వాగులు, వంకలు**
**విరిగిన చెట్లు, విద్యుత్ స్తంభాలు**
**రోడ్లపైకి నీరు, రాకపోకలకు తీవ్ర అంతరాయం**



చింతలపాలెం జూన్ 18 (ప్రజా జ్యోతి) :- చింతలపాలెం మండల వ్యాప్తంగా భారీ ఈదురు గాలులతో కూడిన వర్షం బీభత్సం సృష్టించింది. మండల కేంద్రంలో కురిసిన భారీ వర్షానికి పలు గ్రామాలకు వెళ్లే రోడ్లపై నీరు చేరి, రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సుమారు రెండు గంటల పైగా కురిసిన భారీ ఈదురు గాలులతో కూడిన వర్షానికి మండల కేంద్రంలోని మర్రి చెట్టు సెంటర్ లో వంద సంవత్సరాల పైబడిన రావిచెట్టు కూలి గంధం బుజ్జమ్మ ఇంటిపై పడటంతో ఇంటి పైకప్పు దెబ్బతిన్నది, కొత్త గూడెం లో ఓ ఇంటి రేకులు ఎగిరిపోయాయి. కొన్నిచోట్ల వీధి వ్యాపారుల డబ్బాలు కొట్టుకువెళ్లాయి. పలుచోట్ల ఈదురు గాలులకు వేప చెట్లు సైతం కుప్పకూలాయి. పలుచోట్ల విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. దాంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. మల్కాపురం వద్ద వాగు పొంగి పొర్లడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.





## గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి పొందిన వారికి సన్మానం

కొండ మల్లేపల్లి, జూన్ 18, ప్రజా జ్యోతి: కొండ మల్లేపల్లి పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు పదోన్నతి పై వివిధ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి పొంది వెళ్తున్న ప్రధానోపాధ్యాయులకు కొండ మల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామావత్ నాగేశ్వరావు మరియు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పదోన్నతి పై వెళ్తున్న ప్రధానోపాధ్యాయులు తమ తమ పాఠశాలలో పాఠశాలను అన్ని విషయాలలో అభివృద్ధి చేసే విధంగా చూడాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే విధంగా వారు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు కొర్ర లోక్యా నాయక్, జగదీష్ , నరసింహ, చంద్రయ్య, జనార్దన్ రెడ్డి, శ్రీపతిరావు, సైదా నాయక్, అశోక్ రెడ్డి, దేవకుమార్, లక్ష్మయ్య, అజార్ అలీ , అక్కిరెడ్డి, లింగారెడ్డి ,కలమ్మ నాగేంద్రమ్మ, ఉమామహేశ్వరి, మంజుల, సీతారాం ,సంపత్ కుమార్, దయాకర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కోర్టు ఏర్పాటు : బి. వెంకట కృష్ణయ్య

హుజూర్ నగర్ జూన్ 18 (ప్రజా జ్యోతి) సూర్యాపేట జిల్లాలోని విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేసినట్లు హుజూర్ నగర్ డిఇ వెంకట కృష్ణయ్య తెలిపారు. మంగళవారం పట్టణంలోని డి ఈ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 19న డివిజనల్ పరిధిలో కోదాడ సబ్ డివిజన్ కార్యాల ఆవరణలో విద్యుత్ వినియోగదారుల కోసం ప్రత్యేకంగా ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. విద్యుత్ సరఫరాలో తరచూ వస్తున్న అంతరాయాలు విద్యుత్ హెచ్చుతగ్గుల సమస్యలు విద్యుత్ మీటర్ల సమస్యలు విద్యుత్ బిల్లులోని సమస్యలు కొత్త సర్వీసులు ఇచ్చేందుకు యాజమాన్యం బదిలీ సర్వీసులో మార్పు విద్యుత్ సరఫరా పునరుద్ధరణ ట్రాన్స్ఫార్మర్ల మార్పిడి విద్యుత్ సరఫరాకు సంబంధించి ఎటువంటి సమస్యలు ఉన్న పరిష్కరించు కోవచ్చునని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యుత్ వినియోగదారులు వినియోగించుకోవాలనీ కోరారు. ఈ సమావేశంలో ఏడిఈ సక్రు నాయక్ ఏ ఈ రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## సిపిఎం శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

**రాష్ట్ర సిపిఎం కార్యదర్శి మల్లు లక్ష్మి**

పెన్ పహాడ్ జూన్ 18(ప్రజా జ్యోతి): ఈ నెల 19,20 తేదీలలో జరిగే సిపిఎం జిల్లాస్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు నెమ్మది వెంకటేశ్వర్లు చెరుకు ఏకలక్ష్మి మండల కార్యదర్శి రణపంగ కృష్ణ జిల్లా కమిటీ సభ్యులు ధనియాకుల శ్రీకాంత్ వీరబోయిన రవి మండల కమిటీ సభ్యులు గుంజ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

## శ్రీ సీతారామ దుర్గా మహేశ్వర దేవాలయం ప్రథమ వార్షికోత్సవం

పెన్ పహాడ్ ప్రతినిధి జూన్ 18(ప్రజా జ్యోతి): మండల పరిధిలోని ధూపహాడ్ గ్రామంలో నూతనముగా శ్రీ సీతారామచంద్ర దుర్గా మహేశ్వర దేవాలయం నిర్మాణం జరిగి మొదటి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంలో వేద పండితులు ఇరువంటి హరిప్రసాద్ వేదమంత్రాలతో ప్రథమ వార్షికోత్సవాన్ని అంగరంగ వైభవంగా దేవాలయ నిర్మాణ కర్త సర్పంచ్ బిట్టు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో దేవతామూర్తులకు పంచామృత అభిషేకాలు, యజ్ఞం హెూమగుండం, శ్రీ సీతారామ కళ్యాణం శివపార్వతుల కళ్యాణ మహెూత్సవం, అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమం అనంతరం మహా అన్నదాన కార్యక్రమం చేసినారు కార్యక్రమంలో భక్తమండలి , భజనపరులు, గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

